పల్లవి: అగరొత్తుల కురులే వాలగా విసిరేసావే

కనికట్టుల చూపే జల్లి పోతున్నావే

కసరత్తులు చేస్తూ వెనకే వస్తున్నానే

చెలిమత్తుల సైగలు గుండెను దోచేసాయే |2|

పూవులకే రంగులనిచ్చే హరివిల్లువే

చుక్కలకే మెరుపులుమెత్తే జాబిల్లివే

అందెలలో అందము దాచిన సిరి మువ్వవే

నిద్దురలో నను కవ్వించిన నెరజానవే||పల్లవి||

ఈగల్లా ముసిరేస్తుంటే నలు వైపులా

శాపాలు తగిలాయంట ప్రతిసారిలా

నన్నొక్కడినే చూసే భాగ్యం ఇవ్వే పిల్లా

నీ చుట్టూ తెరలే కట్టి దాచెయ్యాల |2|

www.telugulyrics.org